39వార్డులో వంశీ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు 39 వార్డ్ లో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి కి గాజు గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. స్థానిక ప్రజలు వంశీకృష్ణ కి సంఘీభావంగా రోడ్లు పైకి వచ్చి హారతులు పట్టి ,బ్రహ్మరథం పలికారు. కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు, అధిక సంఖ్యలో అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ : అదాని గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం తక్షణం పరిష్కరించాలని ఏఐటీయుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం మన్మథరావు, జి ఎస్ జె అచ్యుతరావు, జిల్లా ఉపాధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సుమారు 4 వేల మంది గంగవరం పోర్టు కార్మికులు గత 3 రోజులుగా ఐక్యంగా నిరసన తెలియజేస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా యాజమాన్యం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు . గతంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం భూమిని కోల్పోయిన 600 మంది నిర్వాసితులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, గంగవరం పోర్టు కార్మికులకు కూడా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో ఇస్తున్న ప్రకారం కనీస వేతనం 36 వేల రూపాయలు చెల్లించాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని, పోర్ట్ లో మరణించిన, అంగవైకల్యం బారిన పడ్డ కార్మికులకు నష్టపరిహారం ప్యాకేజీని ప్రకటించాలని, ఆదాని గంగవరం పోర్టు అత్యధిక లాభాల అర్జిస్తున్న సంస్థగా ఉందని.. దాని ప్రకారంగానే కార్మికులకు బోనస్, గ్రాడ్యుటీ చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుండా, ఏమాత్రం పట్టించుకోకుండా యాజ మాన్యం వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. కార్గో హ్యాండ్లిగ్ లో వేల కోట్ల రూపాయల లాభాలు అర్జస్తున్న పోర్ట్ వంటి సంస్థలు కూడా కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించక పోవడాన్ని సహించబోమని తెలిపారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి, నిరసన కార్యక్రమాలకి ఎఐటియుసి సంపూర్ణ మద్దతును తెలియజేస్తోందని అన్నారు.

వేసవిలో పక్షులు, మూగజీవాల దాహార్తికి సహకరిద్దాం

జి.వి.ఎం.సి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వేసవి తాపానికి విలవిలలాడుతున్న పక్షులు ,మూగజీవాల దాహార్తికి అందరూ సహ కరిస్తూ సామాజిక బాధ్యతను చేపట్టాలని జి.వి.ఎం.సి కమీషనర్ సిఎం.సాయికాంత్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ వేసవిలోఎండలు విపరీతంగా కాస్తున్నందున, పక్షులను, మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని , ఈ భూ ప్రపంచంలో సకల మానవాళికి, పక్షులకు, మూగజీవాలకు నీరు ప్రాణధారమైనదని.., వేసవి కాలంలో ప్రతి ఇంటిపై, పరిసరాలలో ప్రతిరోజు నీటి తొట్టెలలో త్రాగు నీటిని, చిరుధాన్యాలను ఏర్పాటుచేసి పక్షులు, మూగజీవాల దాహాన్ని, ఆకలిని తీర్చేందుకు నగరంలో గల నివాసితులందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు . వేసవి తాపానికి పక్షులు, మూగజీవాలు నీటి కోసం ఎదురుచూస్తూ సంచరిస్తుంటాయని , వాటి ఆకలికి, దాహానికి ప్రతి ఇంటి మిద్దిపై, బాల్కనీలలో, పరిసరాలలో తొట్టెలలో నీటిని, గిన్నెలో చిరు ధాన్యాలను, ఆహా రాన్ని ఏర్పాటు చేసి వాటిని రక్షించుకునేందుకు నగర ప్రజలు సామాజిక బాధ్యతతో సహకరించాలని కమిషనర్ సూచించారు. అలాగే అంతరించిపోతున్న పిచ్చుకల సంతతిని కాపాడు కునేందుకు, ప్రతి నివాసిత పరిసరాలలో పిచ్చుక గూళ్లను ఏర్పాటు చేస్తూ.., వాటి ఆహారానికి వరి కంకెలను కూడా ఏర్పాటు చేసి పిచ్చుకల సంతతిని సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరి బాధ్యతగా భావించాలన్నారు . ఈ వేసవి కాలంలో నగర ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలకు గురికాకుండా జాగ్రత్తలు చేపడుతూ, తరచుగా మంచినీటిని తీసుకుంటూ, నీడలో ఉంటూ ,ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు చేపట్టాలని నగర ప్రజలకు సూచిస్తూ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

బంటుపల్లి కల్లాలులో గంటాకు ఘనస్వాగతం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలం పెద్దిపాలెం, వెల్లంకి, లొడగలవానిపాలెం, పాలవలస, బంటుపల్లి వారి కల్లాలులో జనసేన, టిడిపి నాయకులు గంటాకు, కాంగో, డబ్బులు, పూలదండలతో పువ్వులు వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలలో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు నిలిచి పోతాయని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది అసలు సంక్షేమ పథకాలకు ఆద్యుడే అన్న ఎన్టీఆర్. ఆయన హయాంలో 2 రూపాయల కిలో బియ్యం, పేదలకు పక్క ఇళ్లు, సబ్సిడీ వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక ఎన్నికల్లో వారికి కల్పించిన రిజర్వేషన్ సౌకర్యం ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరు. పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు హయంలోని టిడిపి ముందుకు వెళ్తోంది. అధికారంలోకి రాగానే 4000/- పెన్షన్ అందిస్తాం. కుటుంబంలో ఎంత మంది ఆడపిల్లలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయల వంతున ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇంకా అనేక సంక్షేమ పథకాలను మ్యానిఫెస్టోలో పొందుపరచనున్నాం.

సంక్షేమ పథకాల అమలు బాధ్యత తీసుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు బాండ్ పేపర్ పై సంతకాల చేసి ప్రజలకు భరోసా ఇవ్వబోతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటిరోజునే విధ్వంసం మొదలు పెట్టిన జగన్మోహన్ రెడ్డి అయిదేళ్లలో అభివృద్ధి కంటే ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, జనసేన వార్డ్ అధ్యక్షులు శాఖరి శీను బాబు జనసేన పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, జనసేన టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు

తూర్పు నియోజకవర్గం 19వ వార్డులో 87వ రోజుకు చేరుకొని కొనసాగుతున్న ఎంవివి ప్రచారం

విశాలాంధ్ర- విశాఖ సిటీ : తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అడు గడుగునా ప్రజలు హారతులు పడుతూ స్వాగతం పలుకుతున్నారు.ఈ మేరకు విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు వాసవాని పాలెం, శివగణేష్ నగర్ నుండి నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకట లక్ష్మి దాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు ఇచ్చి నేడు

ప్రతి పేదవాడి హృదయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచి పోయారన్నారు. ఇప్పటికి వార్డ్‌లో కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రచారానికి గాను ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని, మహిళలు హార తులు పడుతున్నారని అన్నారు. కార్య క్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరదా వెంకటలక్ష్మి దాస్, మహిళలు పార్టీ శ్రేణులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు..

అనారోగ్య కారణంగా మృతి చెందిన పేర్ల దానియమ్మ కుటుంబ సభ్యులకిపరామర్శ.

18వవార్డ్ వాసవాని పాలెం ప్రాంతానికి చెందిన పేర్ల దానియమ్మ (70) అనారోగ్య కారణంగా శనివారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుని కుటుంబ సభ్యులను ఎంవీవీ సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పివారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

యుసిడిలోని ముగ్గురు సీఓలు సస్పెన్షన్, ఏపీడీకి షోకాజ్

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : యుసిడిపై వార్తా పత్రికలో వచ్చిన అభియోగాలపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లికార్జున తీవ్రంగా స్పందించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ ను విచారణ అధికారిగా వేశారు. ఆయన అందించిన నివేదిక ఆధారంగా బాధ్యులందరిపై చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటన జారీ చేసారు. వార్డు నెంబరు 17 సీఓ తిరుమలరావు, వార్డు నెంబరు 18 సీఓ నరసింహులు, వార్డు నెంబరు 19 సీఓ ఎస్.వి. రమణలను ఈ మేరకు సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జోన్-3 ఏపిడి దుర్గాప్రసాద్ కు షోకాజ్ నోటీసు జారీచేస్తూ, ఎన్నికలకు సంబందించిన విధుల నుండి తొలగించినట్లు కలెక్టర్ చెప్పారు. వీరితో పాటు వీటికి సంబందించిన ఆర్.పిలను వారి పోస్టుల నుంచి తొలగించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఆల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్‌లుగా గీతం జట్టు

విశాలాంధ్ర - మధురవాడ : ఇటీవల భోపాల్‌లోని సెజ్ యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలొరెంట్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు మొదటి స్థానం సాధించి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్‌లుగా నిలిచారని క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్ తెలిపారు. గీతం విద్యార్థులు గోలి సుజిత్, ఎస్.రోహిత్ రాజ్, జి.సాయికార్తిక్, కె.హర్షిద్, ఎ.పి.సాయి శశిధర్, ఎస్.జె.గణేష్ ప్రతిభ కనబరిచి (మొదటి స్థానం) నిలిచి బంగారు పతకాలను సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో గీతం జట్టు చండీగడ్ యూనివర్సిటీని బెస్ట్ ఆఫ్ 3 క్లాష్‌లలో 2-0 స్కోర్‌తో ఓడించిందని తెలిపారు. వాలొరెంట్ జట్టుకు టీమ్ మేనేజర్‌గా రితేష్ సిన్హా వ్యవహరించారు. గీతంలో ఇంజనీరింగ్ కోర్సును అభ్యసిస్తున్న ఈ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థుల ప్రతిభను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్ధవట్టం, గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తదితరులు అభినందించారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాను : అమర్‌నాథ్

విశాలాంధ్ర - గాజువాక : గాజువాక నియోజకవర్గం ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఆర్యవైశ్య అసోసి యేషన్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో మంత్రి అమర్నాథ్ ఆర్యవైశ్య ప్రతినిధులతో శనివారం భేటీ అ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాకలో వ్యాపారులు సజావుగా తమ కార్యకలాపాలు సాగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇస్తారని అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు కులుకూరి మంగరాజు, నంబూరి జగన్నాథరావు, కేసారపు శ్రీనురమేష్, సతీష్, నగేష్ బాబు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - భీమిలి : 14న భీమిలి రూరల్ మజ్జి వలసలో జరుగుతున్న బహిరంగ సభను విజయ వంతం చేయండి భీమిలి ఎమ్మెల్యే మొత్తం శెట్టి భీమిలి మండలం మజ్జి వలస రాసపోలమాంబ గుడి దగ్గర జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే మొత్తం శెట శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు భీమిలి క్యాంప్ ఆఫీసులో హాజరైన 15 గ్రామాల సర్పంచులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మొత్తంశెట్టి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు మనమేమి ఇచ్చాము రాబోయే ఐదు సంవత్సరాలలో మనం ఏమి ఇవ్వగలము వాళ్లకి అర్థమయ్యేలా చెప్పి భారీ జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి వైవి సుబ్బారెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ మరియు బొత్స సత్యనారాయణ హాజరవుతారని కార్యకర్తలందరూ సమన్వయంతో కృషిచేసి ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అలాగే ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు నామినేషన్ వేస్తున్నానని నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని సూచించారు ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపీపీ వాసురాజు వైస్ ఎంపీపీ బొని బంగారు నాయుడు మధ్య వలస నుండి పెదబాబు ఎలమంచిలి సూర్యనారాయణ గాడు శ్రీను భీమిలి మండలంలోని గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏపీని ముంచేసారు : ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా

విశాలాంధ్ర - గాజువాక : అడ్డగోలుగా అప్పులు చేసి ఆంధ్ర ప్రదేశ్ ను ముంచేసారని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గం అభ్య ర్థి పల్లా శ్రీనివాసరావు ఆక్షేపించారు. శనివారం గాజువాక నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గకూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి విజయం తధ్యమన్నారు. శ్రేణులు విజయోత్సాహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమికి ఐక్యతే మంచి బలమని చెప్పారు. కలిసి కట్టుగా మనమంతా లక్ష్యంపై అడుగులు వేయటం కిమ్ కర్తవ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ కోన తాతారావు, బిజెపి ఇన్చార్జ్ కారణం రెడ్డి నరసింగ రావు మాట్లాడుతూ కూటమి విజయాన్ని ఎవరు ఆపలేరు అన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91 వ వార్డు లక్ష్మీ నగర్, రామకృష్ణ నగర్ లలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు పేడాడ రమణి కుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో కొంత సేపు ముచ్చటించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ , విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జై భారత్ పార్టీ భీమిలి అభ్యర్థిగా అనిల్ కుమార్

విశాలాంధ్ర - మధురవాడ : జెడి లక్ష్మీనారాయణ రాజకీయాలలో మార్పుల కోసం ప్రారంభించిన జై భారత్ పార్టీ తరపున భీమిలి శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా విద్యాధి కుడు స్థానిక నగరం పాలెం కు చెందిన ఇల్లిపిల్లి అనిల్ కుమార్ ఎంటెక్(పీహెచ్డీ) రానున్న ఎన్నికలలో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. జీవీఎంసీ జోన్ టు మధుర వాడ ఏడవ వార్డు పరిధి నగరం పాలెంలో శనివారం ఆ అభ్యర్థి స్వయంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు. నీతివంతమైన రాజకీయాల లక్ష్యంతో తన పదవికి రాజీనామా చేసి జేడీ లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ పార్టీ తరపున పోటీ చేస్తున్న స్థానికుడనైనా తనను గెలిపించాలని ఆ సమావేశం ద్వారా ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను వెలుగులోకి తెస్తాం

ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - పీఎం పాలేం : రాష్ట్రంలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను వెలుగులోకి తెస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా త్వరలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి మెగా స్కూల్ క్రికెట్ లీగ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఆంధ్ర మాజీ క్రికెటర్స్ రీయూనియన్ 14వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం పలువురు మాజీ క్రికె టర్లు మ్యాచ్ ఆడారు. ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి అంది స్తున్న సహకారాన్ని మరువలేమని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మాజీ క్రికెటర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.ఎ.హుస్సేన్, జి.మోహన్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ క్రికెటర్లు పాల్గొన్నారు.

కార్మికులకు తక్షణమే వేతన సవరణ చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : సంస్థ ప్రగతి కోసం శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం మరింత కృషి చేయలాని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్కు సొంత గనులు లేకపోయినప్పటికి నేటి వరకు ప్రగతి పథంలో నాణ్యమైన ఉత్పత్తులతో ముందుకు సాగుతుందన్నారు. సొంత గనులు కేటాయించి ప్లాం టు సహాకారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆకాంక్షించారు. ప్రైవేటీకరణ వ్యతిరేఖ ఉద్యమంలో ఇంటక్ కీలకపాత్ర పోషిస్తుందని, ప్లాంట్ను రక్షించుకునేందుకు ఎంతటి పోరాటాలకైన సిద్ధమన్నారు. ప్లాంట్కో సం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నారు. వేతన సవరణ చేయాలని, ప్రతి నెల సకాలంలో జీతాలు ఇవ్వాలన్నారు. 16న ఈడి(వర్క్స్) కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలన్నారు. ఈ ఈ సమావేశంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బి.గోపాలరాజు, జి.ప్రభాకర్రెడ్డి, కొమ్ము ప్రసాద్, ఎస్ఏ.నాయుడు, డి.మోహన్, మంత్రి గోపి నారాయణ, పీవీ.నగేష్, జీవీ.సుబ్బయ్య, పీవీ.రమణమూర్తి, బి.వేణువర్మ, గంటా కామరాజు, పోతయ్యరెడ్డి, ఎస్.నర్సింగరావు, మహేష్, రాజేశ్వరరావు, గంటా శ్రీనివాస్, గంగవరం గోపి పాల్గొన్నారు.

వాళ్లకు ఓటు అడిగే హక్కు లేదు : అవంతి

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వార్డ్ సింహాచలం, విజినిగిరిపాలెం గ్రామంలో ఈరోజు భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాస్ గడపగడపకి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను పెట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు తమ ఇంటి వద్దకే తీసుకువెళ్లి ప్రజలకు అన్ని అందుబాటులో ఉండేటట్టు ఏర్పాటు చేశారన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి లంచాలు లేకుండా అవినీతి లేకుండా పూర్తి పారదర్శక పరిపాలన అందించారని. నా నియోజకవర్గంలో 127 సచివాలయాలు ఉన్నాయి ప్రతి సచివాలయానికి నేను కదా రెండు సంవత్సరాలుగా గడప గడప కి కార్యక్రమం నిర్వహించాను. ప్రతి ఇంటికి వెళ్ళను ప్రజల సమస్యలు తెలుసు కున్నాను, చిన్న చిన్న సమస్యలు అయితే అక్కడే పరిష్కరించాను అన్నారు. ముఖ్యంగా మన సింహాచలం పంచ గ్రామాల సమస్య గత 30 ఏళ్లుగా బాధిస్తుంది. ఇది మొట్టమొదట చంద్రబాబు నాయుడు పరిపాలనలో అప్పటిలో ఉన్న ఎమ్మార్వో దేవస్థానం భూములకు రైతు భూములకు కలిపి దేవస్థానం కి పట్టా ఇవ్వడం జరిగింది. దానివల్ల స్థానిక ప్రజలు, స్థానిక రైతులు ఇబ్బందులు పడడం జరుగుతుంది. ఈ విషయం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే జగన్మోహన్ రెడ్డి స్పందించి ఇళ్ల రిపేర్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకున్న పాపానికి పోలేదు. అన్ని భూకబ్జాలు, అవినీతి ఆరోపణలు కాబట్టి వాళ్లకు ఓటు అడిగే హక్కు లేదు అని అన్నారు.

ఘనంగా శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిత్య కళ్యాణం తదితర ఆర్జిత సేవలు నయనానందంగా జరిగాయి. వేద పండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో వైభవోపేతముగా జరిగాయి. ఏకాదశి పర్వదినం న స్వామివారి స్వర్ణ తులసి దళ అర్చన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన్నారు అర్చక స్వాములు అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ తులసి దళాల తో స్వామివారి అర్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. పిదప ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఉపాధి కూలీలతో రానా మాటా మంతి

విశాలాంధ్ర - పెందుర్తి : అనకాపల్లి పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీఎం రమేష్ నాయుడు, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు గెలుపు కోసం బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు ఎల్లలు లేని ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ నాయకులు జగన్, లక్ష్మణ్, ప్రసాద్, రాజు తదితరులతో కలిసి పెందుర్తి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్లి కూలీలను కలిసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వారికి వివరించారు. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతున్న ప్రధాని మోడీకి మద్దతు ఇవ్వాలని వారిని కోరారు.

విశాఖ తూర్పులో కబ్జాల అభ్యర్థిని గెలిపించొద్దు అంటూ ఫ్లెక్సీల ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలోని తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టించాయి. ఎంవీపీ కాలనీలోని బస్ కాంప్లెక్స్ ఎదుట 7 ప్రశ్నలతో కూడిన ఫ్లెక్సీలు శని వారం దర్శనమిచ్చాయి. విశాఖలోని సిరిపురంలో క్రిస్టియన్ భూములు కొట్టే సిందెవరు? స్థల వివాదాల్లో తలదూర్చి సొంత కుటుంబం కిడ్నాప్నకు కారణ మైందెవరు? ఐపీఎస్ అధికారుల స్థలాలనూ కబ్జా చేసిందెవరు? వృద్ధుల కోసం ప్రభుత్వం కేటాయించిన ఆశ్రమ స్థలాలను కాజేసిందెరు?" అంటూ ప్రశ్నలు సంధించారు. తూర్పు నియోజకవర్గంలో ఓ ప్రధాన పార్టీ అభ్యర్థిని ఉద్దేశించే ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ ప్రధాన పార్టీ అభ్యర్థిపై ఫ్లెక్సీలు కట్టడంతో పెద్ద ఎత్తున ఆ అభ్యర్థికి ఆందోళన నెలకొంది.

63వ వార్డులో ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంత పరిధి 63వ వార్డ్ జెయేంద్ర కాలనీలో ఆదారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం (మెడికల్ క్యాంప్) ఈ క్యాంప్ ఆదారి ఆనంద్ కుమార్ విశాఖ డైరీ చైర్మన్ మరియు ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ వేస్ట్ కాన్స్టిట్యూషన్ వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 63వ వార్డ్ ఇంచార్జ్ సోమాద సురేష్ గారు, వార్డ్ ప్రెసిడెంట్ పిలక రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నాలుగు వార్డుల (40,61,62,63) జేసీఎస్ కన్వీనర్ బోగివెల్లి నాగభూషణం ప్రారంభించగా ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,వృద్ధులు మహిళలు వచ్చి మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: డి.నం. 11-4-2/63, సింహాద్రి స్క్వేర్, కణితి రోడ్, కైలాష్‌నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026, బ్రాంచ్ మెయిల్ ఐడి-br0959@sib.co.in

బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కిందపేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున లాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :15-04-2024 మ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

క్ర. సం.	బంగారు రుణ ఖాతా నం.	పేరు	రుణం మొత్తం	మొత్తం బరువు	బేస్ మొత్తం
1	0959653000002495	ముదిమించి రాధిక	10,00,000/-	234.0	12,30,000/-
2	0959653000002496	ముదిమించి మోహన్‌రావ్	9,90,000/-	223.3	12,00,000/-
3	0959653000001825	బస్వాని భవానీ	46,000/-	11.9	59000/-

మరింత సమాచారం కొరకు దయచేసి ఆక్షన్‌టైగర్‌ను +91 6352632523 పై సంప్రదించగలరు.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

లక్ష్మీపురంలో ఎన్డీఏ కూటమి భారీ ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి : నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీపురం చింతలగ్రహారం రాంపురం తదితర గ్రామాలలో ఎన్డీఏ కూటమి నాయకులు శనివారం సాయంత్రం ర్యాలీలతో ప్రచారం సాగించారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు, జనసేన నాయకులు అయిత సింహాచలం, కంచిపాటి మధు, కోరుబిల్లి సంతోష్ భీమేష్, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, టిడిపి నాయకులు వరలక్ష్మి బిజెపి నాయకులు జగన్, లక్ష్మణ్, ప్రసాద్ తదితరులు పాల్గొని వీధుల్లో తిరిగి ప్రజలను కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్రం భవిష్యత్తు కోసం ఎన్డీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎన్డీఏ నాయకులకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. వీధుల్లో మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు.

అదానీ గంగవరం పోర్టు కార్మికుల డిమాండ్లను పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : అదానీ గంగవరం పోర్టులో పనిచేస్తున్న నిర్వాసితులు, జిపిఎల్, జిపిఎస్ పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు, లోడిరగ్, అన్‌లోడిరగ్, ట్రాన్స్ పోర్టు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఆపరేటర్స్ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం, ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని, గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు డిమాండ్ చేసారు. గత 5రోజులుగా అదానీ గంగవరం పోర్టు కార్మికులు చేస్తున్న పోరాటానికి సంఫీుభావంగా సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు కార్మికులకు ఇతర పోర్టుల వలె కనీసవేతనం 36000 రూ.లు అమలు చేయాలని డిమాండ్ చేసారు. సుమారు మూడు వేలకు పైగా పనిచేస్తున్న గంగవరం పోర్టును షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ పరిధిలో గత తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చి కార్మికులకు వేతనాలు పెరగకుండా, కార్మికచట్టాలు అమలు కాకుండా ద్రోహం చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీచట్టంలోకి తీసుకురాకుండా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించి నేడు బిజెపి కలిసి అదానీకి గంగవరం పోర్టును కట్టబెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు. గతంలో 64 రోజులు పాటు సమ్మెచేస్తే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, యాజమాన్యం కలిసి కార్మికుల డిమాండ్లను పరిష్కారిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. అదానీ గంగవరం పోర్టులో ఎరువులు, బొగ్గు, రసాయిన విషపదార్ధాల మధ్య కార్మికులు పనిచేయడం వలన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులే కాకుండా గాజువాక, మల్కాపురం పరిసర ప్రాంతాల ప్రజలు కూడా పోర్టు కాలుష్యానికి బాధితులయ్యారన్నారు. పోర్టు కాలుష్యాన్ని తక్షణం అరికట్టి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేసారు. పోర్టులో పనిచేసిన క్రమంలో కార్మికులు చనిపోతే ఆందోళనలు చేస్తేగాని యాజమాన్యం నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. గత ఒప్పందం ప్రకారం మరణించిన కార్మికుని కుటుంబానికి 50లక్షలు నష్టపరిహారం, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. గంగవరం పోర్టు నిర్మాణం వలన నిర్వాసితులు తమ భూములు, వేట, ఉపాధిని కోల్పోయారని గుర్తుచేసారు. అటువంటి నిర్వాశితులకు నేడు న్యాయం చేయకుండా టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన పార్టీలతో పాటు అదానీ యయాజమాన్యం కార్మికుల శ్రమను దోచుకొని లాభాలు సంపాదిస్తోందన్నారు. తక్షణమే నిర్వాసిత కార్మికులకు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, నాయకులు పి.వెంకటరెడ్డి, జి.వి.ఎస్.చలపతి, జి.అప్పలరాజు, ఎం.సూరీడు, జి.వి.రమణ, అనపర్తి అప్పారావు, వి.నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరకు మేము వ్యతిరేకమని ,కూటమి నేతలు చెప్పగలరా అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. స్టీల్ ప్లాంట్ పై తన వైఖరి చెప్పిన తర్వాతే చంద్రబాబు రేపు గాజువాకలో ఓట్లు అడగాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపికి ఓటు వేస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఆమోదం తెలిపినట్లే అన్నారు. అనకాపల్లి ఎంపీ సీటు ఇవ్వడానికి స్థానికంగా ఉన్న బీసీనేత టిడిపికి దొరకలేదా అని ప్రశ్నించారు . వాలంటీర్ల పై చంద్రబాబు మాటలు చూస్తు ంటే నాలికా, తాటిమట్టా అనే విధంగా ఉన్నాయన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ వై వి సుబ్బారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు , విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ , ఎంపీ ఎంవివి సత్యనారాయణ, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ గారు తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

వాసుపల్లి సమక్షంలో వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జీవీఎంసీ 39 వ వార్డు నుండి స్థానికులు వాసుపల్లి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆసీలమెట్ట పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మండల అధ్యక్షురాలు, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో 50 మంది స్థానిక మహిళలు, యువకులు వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మీకు ఉండే రెండు ఓట్లు ఒకటి తనకి, రెండవది విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసేలా తోటి ఓటర్లను చైతన్య పరచాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మెరిగి చందరవు,దేవుడమ్మ, గంగిరోడు,టీ కొట్టు సోములు,దూడ సోములు, దూడ శేఖర్, హరి,కర్రియ్యా, తదితరులు చేరారు.

జీఎంసీ ఎనిమిదవ వార్డులో టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీఎంసీ ఎనిమిదవ వార్డు పరిధిలో టిడిపి వార్డు అధ్యక్షుడు. చెట్టుపల్లి గోపి మరియు డివిజన్ ఇంచార్జ్ సహదేవరావు సురేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గణేష్ నగర్ శాంతినగర్ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రతి గడపగడపకు వెళ్లి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీ గంటా శ్రీనివాసరావు నీ అఖండ మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చెట్టుపల్లె గోపి మాట్లాడుతూ ప్రజలందరూ ఒక్కటే తెలుగు దేశాన్ని అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి బోడేపూడి దొరబాబు.చిన్న గోపి. సన్యాసిరావు. బాబురావు సతపతి మంగాదేవి. సూరిబాబు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం సమస్యపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : గంగవరం పోర్టులో పనిచేసే కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కార్మిక సంఘాలతో చర్చించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఇది సరైన సమయం కాదని కార్మిక సంఘాల నాయకులకు సూచించారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని, వారు కొంత సమయం కోరారని కలెక్టర్ వివరించారు. అంతవరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని జిల్లా కలెక్టర్ కార్మికులకు సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్, గంగవరం పోర్టు సిఈఓ అమిత్ మాలిక్ , డీసీపీ లా అండ్ ఆర్డర్ సత్తిబాబు, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

వైసీపీలో చేరిన టీడీపీ, జనసేన నేతలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన నాయకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. 57,60,61 వార్డులకు చెందిన నేతలు వైసీపీ విధానాలు నచ్చి పార్టీ లో చేరారు. 57 వ వార్డు జనసేన అధ్యక్షుడు కాళ్ళ మణి ప్రసాద్, 60 వ వార్డు జనసేన సీనియర్ నాయకుడు సాన బంగార్రాజు, 61 వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు వాకాడ సన్నీ యాదవ్, 92 వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు ఎడ్ల అశోక్ లు పార్టీలో చేరారు. వీరందరికి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, వైసీపీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తోకలిసి వైసీపీ కండువా కప్పి, పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పశ్చిమలో ఆనంద్ కుమార్ విజయానికి కృషి చేయాలని సూచించారు. వైసీపీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో వైసీపీ కి సానుకూల వాతావరణం ఉందని, దీనిని అందిపుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 60 వార్డు కార్పొరేటర్ పివి సురేష్ పాల్గొన్నారు.

ఈవీఎంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : చినగదిలి గౌడవున్ లోని ఈవిఎంలు తనిఖీ చేశారు. నియోజక వర్గాల వారీగా, ఈవిఎంలు, వివి ప్యాట్ల యూనిట్ల పంపిణీని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

విశాఖలో అదుపుతప్పిన హత్యానేరాలు

విశాలాంధ్ర - విశాఖ క్రైం : ఇటీవలే విశాఖపట్నం కొమ్మాదిలో తహసీల్దార్ రమణయ్య దారుణ హత్య మరవక ముందే ఇంకొక హత్య జరగడం జిల్లాలో కలకలం రేపింది, ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్ణాపురంలో ఒక యువకుని అతి దారుణంగా రాళ్ళతో కొట్టి చంపిన ఘటన విశాఖ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేస్తుంది, వివరాలలోకి వెళ్తే హతుడు ఆరిలోవ 13వ వార్డుకు చెందిన అమర్‌గా పోలీసులు గుర్తించారు. రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్ళిన అమర్ పోన్ స్విచ్చాఫ్ రావడంతో ఆందోళనలో ఉన్న కుటుంబసభ్యులకు తెల్లారేసరికి కృష్ణాపురంలోని రాళ్ళ మధ్య ఉన్న అతని శవాన్ని చూసి బెంబేలెత్తి పోయిన స్థానికులు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందాచేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కమీషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ తో సహా సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు, క్లూస్ టీం ఆరా తీసింది, పోలీసు జాగిలాన్ని తెప్పించాగా అది సనీపం వరకు వెళ్లి ఆగింది, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కేజీహెచ్ కు తరలించారు.

పెదవాల్తేరులో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : 17వ వార్డు పెదవాల్తేరు పరిసరాలు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభి రామ్ ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచి ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పోతన్న రెడ్డి నెక్కంటి సత్తిబాబు, కాళ్ళ శంకర్, గోపి, శివ , నరేంద్ర, వాసు, తారక్, జ్యోతి, వెంకటేష్ పాల్గొన్నారు.

సస్పెన్షన్ల ఎత్తివేతపై టీడీపీ నాయకులు హర్షం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : గాజువాక నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ అయిన నాయకులుపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం సస్పెన్సలను ఎత్తివేయడం పై 86 వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సుమారు 80 మంది వివిధ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు అందరూ కలిసి గాజువాక నియోజకవర్గ నాయకులు హర్షవర్ధన్ ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు గారిని కలిసి గాజువాక నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు సీనియర్ నాయకులు పడుతున్న ఇబ్బందులు గూర్చి వివరించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చె న్నాయుడు గాజువాక నియోజకవర్గం లోని నాయకులపై సస్పెన్లను ఎత్తివేయాలని విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ గారికి ఆదేశాలు జారీచేశారు. ఈ సస్పెన్సలు ఎత్తివేయడం వెనుక హర్షవర్ధన్ ప్రసాద్ కృషి వుందని పార్టీ కార్యకర్తలు అనుకొంటున్నారు. 86 వార్డ్ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు వార్డ్ నాయకులతో కలిసి పార్లమెంట్ అధ్యక్షులు గండిబాబ్జీని కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని గండి బాబ్జీ గారికి తెలిపారు. 86 వార్డ్ అధ్యక్షులు కర్రీ.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డా రమణ, రాజాన నాయుడు, అయూబ్, వంగలి నాగరాజు, కర్రీ.రాము, శ్రీను, శంకర్రావు, కుమార్, శ్రీనివాస్, సైనజీ బేగం, జాగరపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్యమండలి పాటల సీడీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జనచైతన్యమండలి 40ఏళ్ళ ఉద్యమ ప్రస్థానం సందర్భంగా అంబేద్కర్ 133వజయంతి నేపథ్యంలో శనివారం నగరంలోని రామా టాకీస్ దరి అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ బౌద్ధ చైతన్య భావజాల గీతాల సీడీని ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు పెయ్యల పావన ప్రసాద్ రాసిన ఈ గీతాలకు సంగీత దర్శకుడు జాన్ సంగీతాన్ని అందించారు. జోహార్ బాబాసాహెబ్ అంబేద్కరా ...., భరతమాత ముద్దుబిడ్డ నీవే...,దేశానికి రక్షణ కవచం అంబేద్కర్ తత్వం కాదా.., మను ధర్మం మంట కలిపి పోరాడవే చెల్లి.. లాంటి 16 పాటలను పలు సంఘాల నాయకులు ఆవిష్కరించారు.సంస్థ ప్రతినిధి పి .రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెయ్యల పావన ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని ఊరు, వాడా ప్రచారం చేయడానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. అనేక పాటలు ,కళా ప్రదర్శనలిస్తూ ప్రజల్ని ముఖ్యంగా దళిత, బహుజనులను చైతన్య పరుస్తూ ఉద్యమాలకు తోడుగా పయనిస్తుందని చెప్పారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బి. కళ్యాణరావు మాట్లాడుతూ దేశానికి మూలం దళిత బహుజన సంస్కృతని దాన్ని విస్తృత పరుస్తున్న జెసిఎం సంస్థను అభినందించారు. సావిత్రిబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు గూడూరు సీతామహాలక్ష్మి మాట్ఈలాడారు. ఈ సందర్భంగా పాటలు రచయితను సంగీత దర్శకుడను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, కవి, రచయిత డా.బండి సత్యనారాయణ , దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డా.బూసి వెంకటరావు, మల్లయ్య రాజు, డా .కాశీ రామారావు, పంతగడ రాంప్రసాద్ ,విశాఖ భౌద్ధ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డా . మాటూరి శ్రీనివాస్, గొంది నవీన్, జాగృతి కుమార్ ,మనభూమి సత్యనారాయణ, భీంసేన వార్ అధ్యక్షుడు కె .చిన్నారావు, జనచైతన్యమండలి ప్రతినిధి పెద్దిరాజు తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు. ఎల్. కృష్ణ, దమయంతి ప్రసాద్ బృందం చైతన్య గీతాలు ఆలపించారు.

మన పెందుర్తి మన అభివృద్ధి నినాదంతో గుంటూరు ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండి పెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసింహారావు మన పెందుర్తి మన అభివృద్ధి నినాదంతో ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. శనివారం ఉదయం స్వగ్రామం సరిపల్లి గ్రామంలో గల శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నరసింహారావు పలువురు నాయకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం బొడ్డునాయుడుపాలెంలో పర్యటించి స్థానిక నాయకులు సియాద్రి రమణ సోదరులు సహా పలువురు జనసేన నాయకులతో భేటీ అయ్యారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో అనేక రోడ్లు ఏర్పాటు చేశామని ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏ పని చేయలేదని విమర్శించారు. స్థానికంగా ఉన్న సమస్యల గురించి పూర్తిగా అవగాహన ఉన్న తనకు అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. మన పెందుర్తి మన అభివృద్ధి అనే నినాదం అందరిలోనూ రావాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు ఆయనకు సంఘీభావం తెలిపారు.

వాసుపల్లికి దక్షిణ క్రైస్తవ సేవకుల ఆశీర్వచనాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ అగ్రపీఠం పాలనాధికారి ఆర్చ్ బిషప్ పొలిమేర జయరావు నీ సెయింట్ ఆంథోనీ చర్చిలో శనివారం సాయంత్రం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి మద్దతు కోరారు. 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జే సి ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రీన్ పార్క్ ఏరియా ఆంథోనీ నగర్ లో క్రైస్తవ సేవకులతో ఆత్మీయ కలయికలో వాసుపల్లి హాజరయ్యారు. క్రిస్టియన్ లపై అమితమైన ప్రేమ కనబరిచే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి ఈ సహకారం కావాలని వాసుపల్లి వారిని కోరారు. దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకి, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ ని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డికి కానుక అందజేయాలని అభ్యర్థించారు. స్థానిక క్రైస్తవ పెద్దలు కోరిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. ముందుగా క్రైస్తవ పెద్దలు అగ్గర పీఠాధిపతి జయారావు ప్రార్థనలు చేసి వాసుపల్లికి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రాక్యూటర్ ఫాదర్ కోన జయరాజు, నాపురం విచారణ గురువులు ఫాదర్ జాన్ ప్రకాష్ గారు, పి పి సి ప్రెసిడెంట్ శ్రీముసూరు రాజేష్ , లియోజీ, సునీల్, రాజు, మధు, కిరణ్, చిన్నప్ప, విక్రాంత్, రాజా తదితరులు పాల్గొన్నారు.

రికార్డు వార్షిక టర్నోవర్ సాధించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రపంచంలోనే ఆరవ అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా నిలిచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, డెలాయిట్ యొక్క గ్లోబల్ ర్యాంకింగ్ ఆఫ్ లగ్జరీ ప్రోడక్ట్స్ 19వ ర్యాంక్ సాధించడమే కాకుండా, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 51,218 కోట్ల వార్షిక రిటైల్ గ్లోబల్ టర్నోవర్తో ఒక మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా విశ్వసనీయమైన ఆభరణాల బ్రాండ్ మలబార్ గోల్డ్ డైమండ్స్, వేగవంతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించడాన్ని అద్భుతమైన ఈ వృద్ధి చాటి చెపుతుంది.కేరళలో ప్రధాన కార్యాలయం కలిగిన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్, కేవలం మూడు దశాబ్దాలలోనే, ప్రపంచ ఆభరణాల పరిశ్రమలో అపూర్వమైన విజయాన్ని సాధించింది. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలో విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్న మలబార్, ఆభరణాల రిటైల్ వ్యాపారంలో గ్లోబల్ లీడర్ గా తమ స్థానాన్ని బలోపేతం చేసుకునే లక్ష్యంతో పని చేస్తుంది. ప్రస్తుతం 13 దేశాలలో 345 షోరూములను నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, న్యూజిలాండ్. ఈజిప్ట్, బంగ్లాదేశ్ మరియు ఐరోపాలోని మరి కొన్ని ప్రాంతాల్లో కొత్త షోరూములను ప్రారంభించే యోచనలో ఉంది. అమెరికా, కెనడా, బ్రిటన్ మరియు ఆస్ట్రేలియా వంటి ప్రస్తుత మార్కెట్లలో కంపెనీ తన ఉనికిని బలోపేతం చేస్తుంది. వచ్చే ఏడాది లోపు 100 కొత్త షోరూములను ప్రారంభించాలనే లక్ష్యంతో ఉంది. అదనంగా 7,000 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

గంభీరంలో జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - అనందపురం : మండలంలో గంభీరం పంచాయతీ పరిధిలో మండల వైస్ ఎంపీపీ బోట్టా ధనలక్ష్మి రామకృష్ణ, ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, వైసిపి ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనుల గురించి ఓటర్లకు క్లుప్తంగా వివరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజా ర్టీతో అవంతి, బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలి పించాలని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, సూరిబాబు, గోవిందా, పాపారావు, అప్పలరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే నా అజెండా : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

విశాలాంధ్ర- మర్రిపాలెం : పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే తన అజెండా అని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం 57 వ వార్డులో వార్డు కార్పొరేటర్ ముర్రెవాణి నానాజీ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన సిద్ధార్థ నగర్ లో ఎన్నికల ప్రచార చేసారు. ముందుగా ఆడారి ఆనంద్ కుమార్ కి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాల వేసి, సాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు వింటూ వాటిపరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో ఆడారికి అడుగడుగునా జనం నీరజనాలు పలికారు. విజయం మీదే అంటూ స్థానిక మహిళలు దీవించారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కరపత్రాలు పంపిణీచేస్తూ, ప్రచారం లో ఆడారి జోరు పెంచారు. రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం వస్తే, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని, దీనికి ప్రజల సహకారం కావాలని విజ్ఞప్తి చేసారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛను నేరుగా ఇంటికి అందకుండా వాలంటీర్లును చంద్రబాబు ఉగ్రవాదులుగా పేర్కోవడం దారుణమని విమర్శించారు. నియోజకవర్గంలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. కరోనా కష్ట కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకుందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ కన్వీనర్ పల్లా ఎర్ని కుమార్, వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.